Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 34] AMARAVATI, FRIDAY, 26th JULY, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 26th July, 2019.

## L. A. BILL No. 34 of 2019

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (AGRICULTURAL PRODUCE AND LIVESTOCK) MARKETS ACT, 1966.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India, as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Act, 2019. *Short title, and commencement.*

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

**2.** In the Andhra Pradesh (Agricultural Produce and Live Stock) Markets Act, 1966, in section 5,- *Amendment of section 5. Act No. 16 of 1966.*

(a) in sub-section (1),-

(i) in the opening paragraph, for the words, "nineteen members", the words "twenty members" shall be substituted;

(ii) after clause (vi), the following new clause shall be added, namely,-

"(vii) Member of Legislative Assembly in whose constituency, the office of the Market Committee is located.".

(b) in sub-section (2), after the words and expressions "Clause(i) or Clause(ii) of sub-section (1)", the following words and expressions shall be inserted, namely,-

"and an honorary chairman who shall be the member of Legislative Assembly nominated under clause (vii) of sub-section (1)".

Addition of new section.

**3.** After section 37 of the principal Act, the following new section shall be added, namely,-

Existing members, Vice-Chairman, and Chairman of the Market Committee to cease to hold office.

" 38(1) Notwithstanding anything contained in the principal Act, all the members, Vice-Chairman and Chairman of every Market Committee holding office on the commencement of the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Act, 2019 (Act No. of 2019) shall cease to hold office as such and thereupon it shall be competent for the Government to appoint a person or persons to exercise the powers and perform the functions of the Market Committee until Market Committee is reconstituted in accordance with the provisions of the section 5 of the principal Act.

(2) The person or persons so appointed shall, subject to the control of the Government and to such instructions and directions as may be issued, from time to time, exercise the powers, discharge the duties and perform the functions of the Market Committee and take all such actions as may be required in the interest of the Market Committee.

(3) The Government, may fix the remuneration payable to the person or persons so appointed. The amount of such remuneration and other costs, if any, incurred in the management of the Committee shall be payable from out of the Market Committee Fund.".

# STATEMENT OF OBJECTS AND REASONS

Section 5 of the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966 (Act No. 16 of 1966) provides the composition of Market Committee. As per the existing provision, the Market Committee shall consist of nineteen Members.

Now, the Government desires to nominate the Member of Legislative Assembly of the concerned constituency as the Honorary Chairman to the Market Committee constituted by the Government for the effective functioning of the Market Committee besides having following advantages, namely,-

a) Gives feedback on crop conditions prevailing in the constituency:

In the Market Committee meetings, the Hon'ble MLA will suggests the crops, based on the weather conditions and prevailing market prices of the Agriculture Commodities in their respective constituency.

b) Gives valuable input on crops that may need market intervention:

The Hon'ble MLA will suggest which crops need market intervention and also suggest type of intervention i.e., procurement or price stabilization or any other alternatives whenever market price falls below Minimum Support Price.

c) Facilitate direct interaction between farmers and Hon'ble MLA:

The Market Committees in the State is a place where direct interaction between farmers and Hon'ble MLA is facilitated.

d) Creates awareness among the farmers in the constituency regarding Agriculture and Marketing facilities of the State Government:

The Hon'ble MLA will create awareness among the farmers in the constituency regarding the Government Schemes in Agriculture and Marketing Sector from time to time.

e) Can be a valuable input for any policy making in the marketing department:

With his interactions with Agricultural Market Committees, the Hon'ble MLA will be well versed with Market conditions and will be in a position to suggest policy interventions at Government and Legislative levels.

f) It is proposed to increase the composition of the Market Committee from 19 to 20 members by including the Hon'ble MLA as Honorary Chairman of the Market Committee for the welfare of farming community. Therefore, all the existing members, Vice- Chairmen and Chairmen of every Market Committee shall cease to hold office in order to re-constitute the Market Committees in the State and it is proposed to add Section 38 to the AP(AP&LS)Markets Act, 1966 with necessary provision to cease the existing body of the Market Committees.

Accordingly, Government have decided to amend suitably the relevant provision of the Andhra Pradesh (Agriculture Produce and Livestock) Markets Act, 1966 (Act No. 16 of 1966).

This Bill seeks to give effect to the above decision.

**MOPIDEVI VENKATA RAMANA**,
MINISTER FOR ANIMAL HUSBANDRY, FISHERIES & MARKETING

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**MOPIDEVI VENKATA RAMANA** ,
MINISTER FOR ANIMAL HUSBANDRY, FISHERIES & MARKETING.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY.

The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2019, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**MOPIDEVI VENKATA RAMANA**
MINISTER FOR ANIMAL HUSBANDRY, FISHERIES & MARKETING

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/C).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో

## 2019, జూలై 26వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 34వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966 యొక్క 5వ పరిచ్ఛేదములో,- 5వ పరిచ్ఛేదమునకు సవరణ. 1966లోని 16వ చట్టము.

(ఎ) ఉప-పరిచ్ఛేదము (1)లో,-

(i) ప్రారంభ పేరాలో, "పందొమ్మిది మంది సభ్యులు" అను పదములకు బదులుగా "ఇరవై మంది సభ్యులు" అను పదములను ఉంచవలెను;

(ii) ఖండము (vi) తరువాత ఈ క్రింది కొత్త ఖండమును చేర్చవలెను, అదేదనగా,-

"(vii) మార్కెటు కమిటీ కార్యాలయము ఎవరి నియోజకవర్గములో ఉన్నదో దాని శాసనసభ సభ్యుడు.".

(బి) ఉప-పరిచ్ఛేదము (2)లో "ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (i) లేదా ఖండము(ii)" అను పదములు మరియు పదబంధములు తరువాత ఈ క్రింది పదములు మరియు పదబంధములను చొప్పించవలెను, అవేవనగా,-

"మరియు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (vii) క్రింద నామనిర్దేశము చేయబడిన గౌరవ ఛైర్మన్ శాసనసభ సభ్యుడు అయి వుండవలెను".

3. ప్రధాన చట్టములోని 37వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా:- కొత్త పరిచ్ఛేదమును చేర్చుట.

"మార్కెటు కమిటీ యొక్క ప్రస్తుత సభ్యులు, వైస్-ఛైర్మను, ఛైర్మను పదవులను కోల్పోవుట.

38.(1) ప్రధాన చట్టములో ఏమున్నప్పటికిని, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) చట్టము, 2019 (2019లోని - వ చట్టము) ప్రారంభమైన మీదట ప్రతి మార్కెటు కమిటీలో పదవులను కలిగియున్న అందరు సభ్యులు, వైస్-ఛైర్మను, ఛైర్మన్ అట్టి పదవులను కోల్పోవుదురు. అటు పిమ్మట, ప్రధాన చట్టములోని 5వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి, మార్కెటు కమిటీ తిరిగి ఏర్పాటు చేయబడునంత వరకు, సదరు మార్కెటు కమిటీ అధికారములను వినియోగించుటకు, కృత్యములను నిర్వర్తించుటకు ఒక వ్యక్తిని లేదా వ్యక్తులను నియమించుటకు ప్రభుత్వము సమర్థత కలిగియుండును.

(2) అట్లు నియమింపబడిన వ్యక్తి లేదా వ్యక్తులు ప్రభుత్వ నియంత్రణకు మరియు ఆయాసమయములందు జారీచేయబడు సూచనలు మరియు ఆదేశములకు లోబడి, మార్కెటు కమిటీ అధికారములను వినియోగించవలెను. కర్తవ్యములను నిర్వహించవలెను మరియు కృత్యములను నిర్వర్తించవలెను మరియు, మార్కెటు కమిటీ హితముల మేరకు అవసరమైనట్టి చర్యలన్నింటిని తీసుకొనవలెను.

(3) అట్లు నియమించబడిన వ్యక్తి లేదా వ్యక్తులకు చెల్లించదగు ప్రతిమూల్యమును ప్రభుత్వము నిర్ణయించవచ్చును. అట్టి ప్రతిమూల్యము మరియు కమిటీ నిర్వహణలో చేయబడిన ఇతర వ్యయములు ఏవేని ఉన్నయెడల, అవి మార్కెటు కమిటీ నిధి నుండి చెల్లించదగి యుండును.".

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966 (1966లో 16వ చట్టము)లోని 5వ పరిచ్ఛేదము మార్కెట్ కమిటీ ఏర్పాటును నిబంధిస్తుంది. ప్రస్తుతమున్న నిబంధన ప్రకారము మార్కెట్ కమిటీ పందొమ్మిది మంది సభ్యులను కలిగి ఉంటుంది.

ప్రస్తుతం, ఈ క్రింది ప్రయోజనాలకు అదనంగా, మార్కెట్ కమిటీ సమర్థవంతంగా పనిచేయుటకై ప్రభుత్వముచే ఏర్పాటు చేయబడిన మార్కెట్ గౌరవ ఛైర్మన్‌గా సంబంధిత నియోజకవర్గమునకు చెందిన శాసనసభ్యుడిని నామినేటు చేయాలని ప్రభుత్వము వాంఛిస్తున్నది, అవేవనగా, -

ఎ) నియోజక వర్గములో ఉన్న పంట పరిస్థితులపై స్పందించుట:

మార్కెట్ కమిటీ సమావేశములలో గౌరవ శాసనసభ్యుడు తన సంబంధిత నియోజక వర్గములోని వాతావరణ పరిస్థితులు మరియు అప్పటికి ఉన్న వ్యవసాయ సరుకుల మార్కెట్ ధరల ఆధారముగా పంటలను సూచిస్తారు.

బి) మార్కెట్ ప్రమేయం అవసరం కాగల పంటలపై విలువైన ఇన్‌పుట్‌ను అందించుట:

గౌరవ శాసనసభ్యుడు, మార్కెట్ ప్రమేయం అవసరమున్న పంటలను సూచిస్తారు మరియు మార్కెట్ ధర కనీస మద్దతు ధరకంటె తక్కువకు పడిపోయినపుడు అట్టి ప్రమేయ రకాన్ని అంటే సేకరణ లేదా ధర స్థిరీకరణ లేదా ఏదేని ఇతర ప్రత్యామ్నాయములను కూడా సూచిస్తారు.

సి) రైతులు మరియు గౌరవ శాసనసభ్యుడి మధ్య ప్రత్యక్ష చర్చకు వీలుకల్పించుట:

రాష్ట్రంలోని మార్కెట్ కమిటీలు, రైతులు మరియు గౌరవ శాసనసభ్యుడి మధ్య ప్రత్యక్ష చర్చలకు వీలు కల్పించుటకు దోహదపడతాయి.

డి) రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ మరియు మార్కెటింగు సదుపాయముల గురించి నియోజక వర్గములోని రైతులలో అవగాహనను కల్పించుట:

గౌరవ శాసనసభ్యుడు వ్యవసాయ మరియు మార్కెటింగు రంగములో ప్రభుత్వ పథకాల గురించి నియోజక వర్గములోని రైతులలో ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తారు.

ఇ) మార్కెటింగు శాఖలోని ఏదేని విధాన నిర్ణయము చేయుటకు విలువైన ఇన్‌పుట్ కాగలుగుట:

వ్యవసాయ మార్కెట్ కమిటీలతో జరిపిన చర్చలతో, గౌరవ శాసనసభ్యుడు మార్కెట్ పరిస్థితుల గురించి బాగా తెలుసుకొని ప్రభుత్వము మరియు శాసనిక స్థాయిలలో విధాన పరమైన ప్రమేయాలను సూచించే స్థితిలో ఉంటారు.

ఎఫ్) రైతు సమాజ సంక్షేమం కోసం మార్కెట్ కమిటీ గౌరవ చైర్మన్‌గా గౌరవ శాసనసభ్యుడిని చేర్చుట ద్వారా మార్కెట్ కమిటీ సభ్యుల ఏర్పాటును 19 నుండి 20 మంది సభ్యులకు పెంచాలని ప్రతిపాదించడం జరిగింది. అందుచేత, రాష్ట్రంలోని మార్కెట్ కమిటీలను తిరిగి రూపకల్పన చేయుటకై ప్రతీ మార్కెట్ కమిటీకి చెందిన ప్రస్తుత సభ్యులు, వైస్ చైర్మన్ మరియు చైర్మన్‌లు పదవులను కోల్పోవుదురు మరియు మార్కెట్ కమిటీల ప్రస్తుత కార్యవర్గము విరమించుటకు అవసరమైన నిబంధనతో ఏ.పి. (ఏపి అండ్ ఎల్ఎస్) మార్కెట్ల చట్టము, 1966కు 38వ పరిచ్ఛేదమును చేర్చవలెనని ప్రతిపాదించడమైనది.

ఆ ప్రకారంగా, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966 (1966లో 16వ చట్టము)లోని సంబంధిత నిబంధనను తగిన విధముగా సవరించాలని ప్రభుత్వము నిర్ణయించినది.

ఈ బిల్లు పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తుంది.

మోపిదేవి వెంకటరమణ,
పశుసంవర్ధక, మత్స్య మరియు
మార్కెటింగ్ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించి వివరణ

బిల్లులోని ఖండము 1(2)లో నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి అధిసూచనను జారి చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

అట్లు జారీ చేయబడిన అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయములకై ఉద్దేశింపబడినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున వుంచవలెను. మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై వుంటాయి.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియా పరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

మోపిదేవి వెంకటరమణ,
పశుసంవర్ధక, మత్స్య మరియు
మార్కెటింగ్ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన మీదట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**మోపిదేవి వెంకటరమణ,**
పశుసంవర్థక, మత్స్య మరియు
మార్కెటింగ్ శాఖ మంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇ/సి).

----- x -----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.